ChimataMusic.com

# ఆరనీకుమా ఈ దీపం..

చిత్రం: కార్తీక దీపం (1979)

పాడినవారు: S జానకి, P సుశీల

గీతరచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

సంగీతం: సత్యం

---

**పల్లవి:**

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..

చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..

చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!

ఇదే సుమా నా కుంకుమ తిలకం..

ఇదే కదా నా మంగళ సూత్రం!!

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..

చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!

**చరణం 1:**

ఇంటిలోన నా పాప రూపునా గోరంతదీపం..

కంటికెదురుగా కనబడు వేళల కొండంతదీపం..

నా మనస్సులో విరిసే దీపం..

నా మనుగడ నడిపే దీపం!!

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..
చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!

## చరణం 2:

ఆకాశాన ఆ మణిదీపాలేముత్తైదువులుంచారో..
ఈ కోనేట ఈ చిరుదివ్వెల చూసి చుక్కలనుకుంటారో..
ఏమైనా.. ఏదైనా..
కోవెలలో కొలువైవుండె దేవికి పట్టిన హారతులే..

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..
చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!
చేరనీ నీ పాద పీఠం.. నా ప్రాణ దీపం!!

## చరణం 3:

నోచిన నోములు పండెనని ఈ ఆనంద దీపం..
నా దాచిన కోర్కెలు నిండునని ఈ ఆశా దీపం..
నా నోచిన నోములు పండెనని ఈ ఆనంద దీపం..
నా దాచిన కోర్కెలు నిండునని ఈ ఆశా దీపం..

ఎచటైనా.. ఎప్పుడైనా..
నే కొలిచే కళ్యాణ దీపం..
నే వలచే నా ప్రాణ దీపం!!

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం..
చేరనీ నీ పాద పీఠం.. కర్పూర దీపం!!
చేరనీ నీ పాద పీఠం.. నా ప్రాణ దీపం!!